17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం | 5 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4): ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఆర్యవైశ్య వికారాబాద్ జిల్లా మహాసభ, మహిళా, యువజన సంఘం, సేవాదళ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునితామహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్పీకర్‌ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతిరెడ్డి,ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కొడంగల్, వికారాబాద్ మున్సిపల్ చైర్మన్‌లు ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, మంజుల రమేశ్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు బాలేశ్వర్‌గుప్త, మహిళా విభాగం కోషాధికారి కల్వసుజాత గుప్త, లక్ష్మీనారాయణగుప్త, మిగతా 3లో

## పార్లమెంట్ ఎన్నికలలో బహుజనులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రతి ఇంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య
- విజయవంతంగా 2509వ వారం జ్ఞానమాల కార్యక్రమం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః పార్లమెంట్ ఎన్నికలలో బహుజనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహనికి జ్ఞానమల వేసి నివాళులర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం గల ఏకైక దేశం భారతదేశం అని, అలాంటి భారతదేశానికి తన జీవితాన్నే ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మిగతా 3లో

పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు సన్మానాల

## మతలబు ఏమిటి?

సన్మానాల పేరిట పైరవీకారుల జోరు హెూరు



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః వికారాబాద్ జిల్లా తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లల్లో గత కొన్ని రోజులుగా పోలీస్ అధికా రులకు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, ప్రజా సంఘాల నేతలు సన్మానాలు జోరుగా చేస్తున్నారు. అదికారులు పోలీస్ స్టేషన్ లల్లో పోలీస్ డ్రెస్ మీద ఉంటూనే సన్మానాలు చేసుకుంటున్నా రు. కుషీ ఖుషీగా పూల దండలు వేసుకొని శాలువాలు కప్పుకొని సన్మానాలు సత్కారాలు పొందుతున్నా రు. సన్మానాలు చేయడానికి వచ్చిన వారు చాలా టైమ్ స్టేషన్ లో నే ఉండిపోతున్నారు. తాజాగా నిన్న ఆదివారం నాడు తాండూరు రూరల్ సిఐ సర్కిల్ పరిధిలోనీ యాలల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ శంకర్ కు సన్మానాలు జోరుగా చేశారు. అంతకు ముందు పెద్దెమూల్ పోలీస్ స్టేషన్ లో ఆ స్టేషన్ ఎస్ఐ కాశినత్‌కు కుడా సన్మానాలు చేశారు. మూడు నాలుగు రోజుల క్రితం కుడా తాండూరు టౌన్, రూరల్ సిఐ లు సంతోష్ కుమార్, అశోక్ లకు సన్మానాలు జోరుగా చేశారు. ఈ సన్మానాలు మితీ మీరిగా చేయడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో తాండూరులో కొందరు రౌడీ షీటర్‌లు సన్మానాలు సత్కారాలు చేయడంతో అప్పట్లో ... మిగతా 3లో

# శిరస్త్రాణమే.. రక్షణాస్త్రం !

- హెల్మెట్ లేని కారణంగా 55 శాతానికిపైగా ప్రమాదాలు
- పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం శూన్యం



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4) :మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టిన కొంత మంది ద్విచక్రవాహనదారులు బాధ్యాతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. హెల్మెట్ ధరించకుండా రోడ్లపైకి వచ్చేస్తున్నారు. ప్రతి రోజూ ప్రమాదాలు జరుగుతున్నా... పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. వాహనదారుల ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. చివరకు హెల్మెట్ లేదని చలానా రాసినా కట్టడానికి సిద్దంగా ఉన్నారే తప్పు... కనీసం తమ బాధ్యతగా హెల్మెట్ పెట్టుకుందామనే ఆలోచన లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ప్రమాదం జరిగాక హెల్మెట్ పెట్టుకుంటే ప్రాణాలు దక్కేవే అనే మాటలు మాట్లాడుకోవడం ఇప్పుడు మాములై పోయింది. మిగతా 3లో



## జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బిఅర్ఎస్ ముఖ్య నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మక్తల్ పట్టణంలోని తన నివాసంలోని వేడుకలో జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షులు, చేగుంట మాజీ సర్పంచ్ వై.శివప్ప శాలువా, గజమాలతో ఆశిరెడ్డికి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీరప్ప గౌడ,జిందప్ప, దయానంద రెడ్డి, ఎల్లారెడ్డి,ఈశ్వర్, అశోక్, నర్సింహారెడ్డి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మీరు పదవిలో ఉన్నా లేకున్నా లక్ష్మణ్ణే మాకు ఆదర్శం
### నవాబ్ పేట బీఆరెస్ శ్రేణులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆరెస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం లో ఉన్నా లేకపోయినా తమకు లక్ష్మణ్ణే ఎంఎల్ఏ అని కొనియాడారు.అనంతరం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో రక్తధాన శిబిరం వద్దకు వెళ్ళి రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మండల బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాలు, ప్రమాదాలు తప్పవా
### రోడ్డు రవాణా అధికారులు స్పందించాలంటున్న వాహనదారులు..



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు అని వాహనదారులు అంటున్నారు.మండల పరిధిలోని చౌడూరు గేటు– జంగమయ్యపల్లి మార్గ మధ్యలో ఏర్పాటు చేసే 11కేవీ విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసే విద్యుత్ స్తంభాలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు.రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి దూరంగా ఉండేటట్లు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కందలు గరిష్ఠ ధర క్వింటాలుకు 9221 వేరుశనగ క్వింటాల కు గరిష్ట ధర 7326

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదివారం కందులు గరిష్ఠ ధర క్వింటాలుకు 9 వేల 221, వేరుశనగ క్వింటాల కు గరిష్ట ధర 7 వేల 326, మధ్యంతర ధర 6,470, కనిష్ఠ ధర 4 వేలు 261 ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. ఒక రైతు 7 బస్తాలు,3 క్వింటాల 50 కిలోలు కందులు తెచ్చారని, అదేవిధంగా వేరుశనగ 294 మంది రైతుల ద్వారా 13 వేల 416 బస్తాలు, 4024.80 క్వింటాల వేరుశెనగ వచ్చిందని కార్యదర్శి తెలిపారు, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, తూకంలో ఇలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, వేరుశనగ మార్కెట్లోకి పెద్ద మొత్తంలో వస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు.

## ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి...
### - బిజ్జారం గ్రామానికి చెందిన డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**గద్వాల మేజర్ న్యూస్:** ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆయన స్వగ్రామం మల్దకల్ మండలం బిజ్వారం. ఆదివారం నాడు కరీంనగర్ లో జరిగిన తొమ్మిదవ ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్రస్థాయి సదస్సులో తిమ్మారెడ్డిని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం తిమ్మారెడ్డి ఉస్మానియా మెడికల్ కళాశాల మరియు జనరల్ హాస్పిటల్లో ప్రొఫెసర్, ఆర్థోపెడిక్ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు.




గతంలో నిజామాబాద్ మెడికల్ కళాశాలలోనూ ఆయన ఆర్థోపెడిక్స్ విభాగం హెచ్ఓడిగా పనిచేశారు. గద్వాల ప్రాక్టీసింగ్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివిన తిమ్మారెడ్డి, ఇంటర్ ఎంఏఎల్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. ఎంసెట్ లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. పీజీఐ కళాశాల చండీగర్ లో జనరల్ సర్జరీ, ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్స్ లో ఎమ్మెస్ పూర్తి చేశారు. 4,000 మంది ఎంబీబీఎస్, 600 మంది పీజీ విద్యార్థులకు ఆయన శిక్షణను అందించారు. సుమారు 600 మందికి పైగా రోగులకు మోకాలి చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స ఉచితంగా చేశారు. అనేక క్లిష్టమైన ఆర్థోపెడిక్ సర్జరీలను కూడా తిమ్మారెడ్డి సులువుగా చేసి అనేకమంది రోగులు కోలుకునేలా చేశారు. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి సెమినార్ లలో డాక్టర్ తిమ్మారెడ్డి ప్రసంగించారు. తమ గ్రామానికి చెందిన డా. తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికవడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమాజంలో బాలికలు ఉన్నతంగా జీవించాలి - సిఐ చంద్రశేఖర్




**మక్తల్, మేజర్ న్యూస్ :** బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ , జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సహకారంతో మక్తల్ ప్రాజెక్టు పరిధిలో బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సీఐ చంద్రశేఖర్ హాజరై బాలికలు ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలని బాల్య వివాహాలు నిరోధించాలని, అవకాశాలు కల్పించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం గురించి వివరించారు.అలాగే జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆట పోటీలు నిర్వహించాలని సూచించారు. బాలికలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించలనే ఉద్దేశ్యంతో ఈ ఆటపాటలు నిర్వహించడం జరిగిందని వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, సీడీపీఓ సరోజిని, వార్డు కౌన్సిలర్ ప్రసన్న, టి.యు.పి. యస్ ప్రెసిడెంట్ రవీందర్,పి.ఆర్.టి.యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,యస్.యు.టి.ఏ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, అమ్రేష్, రాఘవేందర్,స్వప్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాకు సాగునీరు అందించి జిల్లాను.రూపు రేఖలు మారుస్తాం.
### - సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీ చందర్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే జిల్లా రూపురేఖలు మారుస్తానని సీడబ్ల్యూసీ సభ్యుడు చెల్లా వంశీచంధర్ రెడ్డి అన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని గున్ముక్ల, కంసాన్ పల్లి, గ్రామలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ధన్వాడ డిగ్రీ కాలేజ్ భవనం నిర్మాణానికి , నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ సమస్య ఎక్కువ గా ఉంది పారిశ్రామలు తెప్పించి అందరికీ ఉపాధి కల్పిస్తామన్నారు. గతంలో అవినీతిగా ఏర్పడి పనులలో పూర్తిగా పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకొని జిల్లాని అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపడతామన్నారు. అలాగే ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ధన్వాడ పెద్ద చెరువుకు కృష్ణా నుంచి నీళ్లు తెప్పించి ఆయకట్టదారులు, మత్స్య కార్మికులకు జీవనోపాధానికి , 30 పడకల ఆసుపత్రి, బీసీ కాలనీ నుంచి పెట్రోల్ బంక్ దగ్గర వరకు డివైడర్ ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత పాలకులు ధన్వాడ పెద్ద చెరువుకు, నారాయణపేట చెరువుకు నీళ్లు తెచ్చి సాగునీరు త్రాగునీరు అందించి పాదాలు కడుక్కుంటానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే తెచ్చాడా అని ప్రశ్నించారు. ఇందులో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, గాజుల శివకుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, నారాయణపేట మాజీమార్కెట్ చైర్మన్ అధ్యక్షుడు బండి వేణుగోపాల్, సింగల్ బిండో చైర్మన్ వెంకట్రామారెడ్డి, చిట్టెం సత్య రెడ్డి, మండల అధ్యక్షుడు నరహరి, రహిమాన్ ఖాన్, మాజీ సింగల్ బండ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, క్రాంతి, కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కార్డుంటే చాలు.. 50 రకాల వైద్యపరీక్షలు
### భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు






**ఉండవెల్లి, మానవపాడు మేజర్ న్యూస్:** లేబర్ కార్డు కలిగిన వారికి ఆదివారం కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో ఐజ కేంద్రంలోని గుంత రామయ్య గుడి దగ్గర, సి ఎస్ సి హెల్త్ కేర్ వారిచే భారతీయ మజ్దూర్ సంగ్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంఘం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వారి ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించారు. చలికి వణుకుతూ.. వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ.. కష్టపడుతున్న కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఇంటికి పెద్ద దిక్కు అయిన కార్మికుడు అనారోగ్యం పాలైతే ఆ కుటుంబమంతా ప్రభావితమవుతుందన్న ఉద్యేశంతో సి ఎస్ సి హెల్త్ కేర్ భారతీయ మజ్దూర్ సంగ్, సహకారంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. లేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు రక్తపోటు, గుండె పనితీరు, షుగర్ స్థాయి, కొలెస్ట్రాల్ సుమారుగా 50 రకాలకు పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగుతుందన్నారు.ఆదివారం సుమారుగా 120 పైగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులందరూ ప్రభుత్వం చే నిర్వహిస్తున్నటువంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో రమేష్ తెలంగాణ భవన నిర్మాణ సంఘము తెలంగాణ ఇంచార్జి, జిల్లా కోఆర్డినేటర్ బాల్ రాజ్,భవన నిర్మాణ కార్మికులు, ప్రభుదాస్, తిమ్మప్ప, హన్మంత్,సంజీవ్,నగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న కట్కం శివకుమార్‌గుప్త

**మొదటి పేజి తరువాయి..**

మల్లికార్జున్ గుప్త, గణేశ్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి**

**వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కట్కం శివకుమార్‌గుప్త**

ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొడంగల్ పట్టణానికి చెందిన కట్కం శివకుమార్‌గుప్త మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులతో కలిసికట్టుగా పని చేస్తూ సంఘం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు నూతన కార్యవర్గం కొనసాగు తుందని, జిల్లా సంఘంలో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేపట్టి సంఘాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడంతో జిల్లాలో సంఘం బలోపేతంతో ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.

### పార్లమెంట్ ఎన్నికలలో
## బహుజనులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**మొదటి పేజి తరువాయి**

ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించి భారత దేశ పౌరులకు అందించాడని, అలాంటి మహానుభావుడు ఆశయాల, ఆకాంక్షల కోసం ప్రతి భారత పౌరుడు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని చదవడం తో పాటు, ప్రతి ఇంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత బహుజనులకు ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంట్ సీట్లు కేటాయించాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గ మైసయ్య,మధుసూదనాచారి, అంజయ్య,నత్తి విజయ్,ఈతకోట గోపాలకృష్ణ, బండారి సాయి, వై శీను, కంచి సతీష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు సన్మానాల మతలబు ఏమిటి?

**మొదటి పేజి తరువాయి**

పోలీస్ అధికారులపై తీవ్ర ఆరోపణలు వచ్చి ఉన్నతాధికారులకు పిర్యాదులు వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడక్కడ కొందరు పనిబడ లేని వారు కూడా తమ తమ పైరవీలు కోసం ఈ సన్మానాల మార్గాన్ని ఎన్నుకున్నారు అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పోలీస్ అదికారులు తమ ఉంద త్వాన్ని మరచి పోకుండా ముందుకు సాగాలి అని పలువురు అంటున్నారు. ఈ సన్మానాల కల్చర్ గతంలో పెద్దగా లేదు అని ఇప్పుడే జోరు హోరుగా సాగుతుంది అని చెప్పవచ్చు.

## ఎమ్మెల్యే యాదయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04): చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాస్పిటల్‌కు చేరుకొని వారిని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేరితో పాటు శ్రీశైల్ రెడ్డి ఉన్నారు.

# శిరస్త్రాణమే.. రక్షణాస్త్రం



**శిరస్త్రాణమే.. రక్షణాస్త్రం :**

హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనదారులు రోడ్లపైకి వచ్చేస్తున్నారు. ప్రతి రోజూ ప్రమాదాలు జరుగుతున్నా.. పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. వాహనదారుల ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. చివరకు హెల్మెట్ లేదని చలానా రాసినా కట్టడానికి సిద్ధంగా ఉన్నారే తప్ప... కనీసం తమ బాధ్యతగా హెల్మెట్ పెట్టుకుందామనే ఆలోచన రావడం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ప్రమాదం జరిగాక హెల్మెట్ పెట్టుకుంటే ప్రాణాలు దక్కేవే..! అనే మాటలు మాట్లాడుకోవడం ఇప్పుడు మాములైపోయింది. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 200 మంది మృతిచెందితే అందులో సుమారు 40 మందికి హెల్మెట్ ధరించకపోవడంతోనే మరణించడం గమనార్హం.

**మండలంలో హెల్మెట్ వినియోగం తక్కువ :**

మేడ్చల్ మండలంలో 55 శాతం మంది హెల్మెట్ ధరించడం లేదు. గతంలో నో హెల్మెట్... నో పెట్రోల్... నిబంధనను అమలు చేసినా.. మూనాళ్ల ముచ్చటగానే ముగిసిపోయింది. హెల్మెట్ వినియోగంపై పోలీసులు, రవాణాశాఖ అధికారులు కూడా దృష్టి సారించకపోవడంతో వాహనదారుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఒకటికి రెండు సార్లు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. పెద్దగా స్పందన కనిపించడం లేదు. మండలంలో తరచు జరుగుతున్న ప్రమాదాల్లో యువతే అధికంగా ఉండటం గమనార్హం. రహదారి నిబంధనలను ఉల్లంఘిస్తూ ద్విచక్రవాహదారులే అధికంగాప్రాణాల మీదకు తెచ్చుకుంటుండగా.. మరి కొందరు క్షతగాత్రులుగా మారుతున్నారు.

**నిర్లక్ష్యం వీడండి....:**

మార్కెట్లోకి కొత్త వాహనం రాగానే రూ.వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేయడానికి యువత ఆసక్తి చూపుతున్నారు. కానీ డ్రైవింగ్లో కనీస జాగ్రత్తలు తీసుకోవడాన్ని మాత్రం మర్చిపోతున్నారు. కొందరు ప్లేట్లపై నంబరు తొలగించడం, వివిధ రకాల సిక్టర్లు అతికించడం, అక్షరాలు కన్పించకుండా చేస్తూ అతి వేగంగా వెళ్తున్నారు. వాహనం ఎవరిది.. ప్రమాదం ఎవరు చేశారో తెలియకపోతుండటంతో బాధితుడికి బీమా పరిహారం కూడా రావడం లేదు. పోలీసుల తనిఖీల్లో వాహనాల నంబర్ ప్లేట్లను మార్చిన వారు పట్టుబడుతూ కేసులను ఎదుర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం వాహనం నడిపే చోదకుడి వద్ద లైసెన్స్, ఆర్సీ, ప్రమాద బీమా, కాలుష్య నియంత్రణ పత్రాలు, హెల్మెట్ తప్పనిసరి. యువత ఎక్కువగా వాహన ప్రమాదాలకు గురవుతుండటం, వారి నిర్లక్ష్యంతోనే ప్రాణాలు కోల్పోతుండటంతో ట్రాఫిక్ పోలీసు శాఖ గత వారంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. చాలా మంది ఇంటి నుంచి బయటకు వచ్చే సమయంలో హెల్మెట్ను వెంట తెచ్చుకుంటున్నారు. కానీ వాటిని బండికి తగిలించుకొని వెళ్తున్నారు. పోలీసులు తనిఖీలు చేస్తున్నారని తెలిస్తేనే ధరిస్తున్నారు.



ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. ఇంటి పెద్ద, చేతికొచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే ఆ కుటుంబం పడే వేదన వర్ణనాతీతం. ద్విచక్ర వాహనం నడిపే వారు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యం గా ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ధరిస్తే ప్రాణపాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుంది. హెల్మెట్ భారంగా అనుకోవద్దు. బాధ్యతగా భావించాలి. రయ్.. రయ్ మంటూ దూసుకుపోతున్న కొంత మంది హెల్మెట్ భారంగా భావిస్తున్నారు. జుట్టు ఊడిపోతుందని, ముఖం పాలిపోతుందని అనుకుని ధరించడం మానేస్తున్నారు.

**తలకు గాయమైతే...:**

శరీరంలో కీలకమైనది మెదడు. ఇది ఇచ్చే సంకేతాలతోనే అవయవాలు పని చేస్తుంటాయి. మెదడు కణజాలంతో కూడిన పొరతో కప్పబడి ఉంటుంది. దానిపై రక్షణగా పుర్రె ఉంటుంది. ప్రమాదంలో మెదడుకు గాయమైతే జీవితంలో అన్ని కోల్పోవాల్సి వస్తుంది. తలకు గాయాలు కాకుండా చూసుకోవాలి.

**భద్రతా నియామాలు పాటించాలి : కదారు వెంకట్ రెడ్డి**

రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగి అనేక మంది వారి విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని మేడ్చల్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కదారు వెంకట్ రెడ్డి అన్నారు. వాహనం నడిపే ప్రతిఒక్కరు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిచాలి. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, చాలా మందికి బ్రెయిన్ డామేజ్ అయ్యి కోమాలోకి వెళ్లడం, పెరలాసిస్ కు గురికావడం వంటి ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని కావున ప్రతిద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించిట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని సూచించారు.

**రక్షణ కోసం హెల్మెట్ ధరించండి :**

**ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్**

హెల్మెట్, సీటు బెల్ట్ అన్నది స్వీయ రక్షణ కోసం అనే విషయాన్ని ముందుగా వాహనదారులు గుర్తించాలని ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ వాహనదారులకు సూచించారు. దీని వల్ల తలకు పూర్తి రక్షణ లభిస్తుంది. ప్రమాదం జరిగిన సమయంలో స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ విషయమై చాలా సార్లు వాహనదారులకు అవగాహన కల్పించాం. ఈ చలాన్లు విధిస్తున్నాం. అయినా కొందరిలో మార్పు రావడం లేదు. మండలంలో జరుగుతున్న ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల సంఖ్య అధికంగా ఉన్నందున. హెల్మెట్ వినియోగం తప్పని సరిగా ఉండాలన్నారు.

## మారుతి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం. దయాకర్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 04):సమిష్టి కృషితోనే కాలనీలలో మౌలిక సమస్యల పరిష్కారానికి సాధ్యమైతుందని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాదవ రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి మారుతి నగర్ కాలనీ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులు గౌడ్ హాజరు కాగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం. దయాకర్, ఉపాధ్యక్షులుగా ఎల్. బిక్షపతి, రామకృష్ణ. ప్రధా న కార్యదర్శిగా ఎం.అశోక్, సహాయ కార్యదర్శిలుగా ఎం. రాజు కుమార్, సంజీవ, కోశాధికారిగా కె. ప్రవీణ్ కుమార్, సలహాదారులుగా రమేష్ గౌడ్. కృష్ణమూర్తి వెంకటేశ్వర్ రావు, లంబ శ్రీను, వెంకట్ రాంరెడ్డి, బి. రాజు, శ్రీరా ములు, సాయిరెడ్డి, బాస్కర్ రెడ్డి, కృష్ణయాదవ్, కిరణ్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

● చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్



కాంగ్రెస్ నాయకులు భీం భరత్‌ను సన్మానించిన కిషన్ నాయక్

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ తాండ లోగల శ్రీ శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వెంకటాపూర్ తాండలో ఇంత పెద్ద ఆలయం నిర్మించి ప్రతి సంవత్సరం నాలుగు రోజుల పాటు వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ ఎన్. కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సీఓఈ సెట్ పరీక్ష

★ జిల్లాల సమన్వయ అధికారి శారద వెంకటేష్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి శారదా వెంకటేష్.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన సీఓఈ సెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 4,211 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 185 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 4,026 మంది విద్యార్థులు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో96 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి డాక్టర్ శారదా వెంకటేష్ తెలిపారు.

## జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లిన దోమ గ్రామం నుంచి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి దోమ గ్రామం నుంచి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వీరన్న, రాజేందర్, మాణిక్యం, శ్రీనివాస్, శేఖర్, రాము, అరవింద్, రవికుమార్ రవి వెంకటేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు : కార్పొరేటర్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృఎద్ధి పనులు చేపట్టాలని హస్తినావురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు.డివిజన్ పరిధిలోజడ్పీ రోడ్డు నుండి ఇంద్రప్రసాద్ కాలనీ దారిలో రోడ్డు గుంతల మయం కావడంతో 10 లక్షల రూపాయలతో వునరుద్ధరణ చేపడుతున్నట్లు తెలిపారు.ఏ ఈ హేము నాయక్ తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లే వాహనదారులు గుంతల మాయమైన రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీవాసుల కోరిక మేరకు రోడ్డు మరమ్మతులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేయించి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మమత మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్ నాయక్, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో నువోకో విస్టాస్ కట్టింగ్ -ఎడ్జ్ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశములోని అయిదవ-అతిపెద్ద సిమెంట్ గ్రూప్, నువోకో విస్టాస్ కార్ప్. లి. ఎప్పుడు సందడిగా ఉండే హైదరాబాదు నగరములో తన 5వ రెడీ-మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ప్రారంభముతో నాణ్యత , సమర్థతకు తన నిబద్ధతను వునరుద్ఘాటిస్తూ మరొక ముఖ్యమైన అడుగు వేసింది. ఈ కొత్త ప్లాంట్ 5వ ప్రాంతములో ఉంది. మేడ్చల్ లో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది నిర్మాణ వస్తువుల కొరకు పెరుగుతున్న ఆ ప్రాంతము యొక్క అవసరాలను నెరవేర్చుటకు నువోకో సామర్థ్యాన్ని విస్తరిస్తుంది.మేడ్చల్ ప్లాంట్ స్థాపన ద్వారా, ఈ కంపెనీ మార్కెట్‌లో తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటుంది. ఇది 35 కిమీల లోపల ఉన్న మియాపూర్, జీడిమెట్లలో 40 నుండి 60 కిమీల దూరములో ఉప్పల్ పటాన్‌చెరువులో ఉన్న తన ప్రస్తుత సదుపాయాలకు మరొక చేరిక. పారిశ్రామిక, వాణిజ్య, నివాస స్థలాలకు దగ్గరగా ఉన్న మేడ్చల్ అభివృ ఎద్ధికి ఎక్కువ అవకాశాన్ని అందిస్తుంది. ప్లాంట్ యొక్క వ్యూహాత్మక స్థానము త్వరిత మార్కెట్ ప్రాప్యతను నిర్ధారిస్తుంది. తద్వారా ట్రాఫిక్ అవాంతరాలను తగ్గిస్తుంది. కార్యాచరణ సమర్థతకు నువోకో యొక్క నిబద్ధతను నెరవేరుస్తుంది.వినియోగదారుల యొక్క ఆవశ్యకతలను పూర్తి చేయుటకు ఈ స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ప్లాంట్ పూర్తిగా అమర్చబడింది. దీని వలన ఇది ఈ ప్రాంతములోని వివిధ అభివృఎద్ధి ప్రాజెక్టు కొరకు ఉత్తమ-నాణ్యత కలిగిన కాంక్రీట్ పరిష్కారాలను అందిస్తుంది. ఈ ప్లాంట్ మేడ్చల్, కల్లకల్, శామీర్పేట్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, దూలపల్లి, కాండ్లకోయ వంటి 10-15 కిమీ వ్యాసార్థములో అనేక ప్రాంతాల అవసరాలను పూర్తి చేస్తుంది.అత్యధిక నాణ్యత, పర్యావరణ ప్రమాణాలకు నువోకో కట్టుబడి ఉంటుంది. నూతన ఆవిష్కరణ, సుస్థిరత, వినియోగదారు సంతృఎప్తిపై దృఎష్టి కేంద్రీకరిస్తుంది. భారతదేశములోని నిర్మాణ పరిశ్రమ పెరుగుదల, అభివృఎద్ధికి దోహదపడే నిబద్ధతకు కంపెనీ కట్టుబడి ఉంటుంది.

# స్వర విహారం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వర విహారం సంస్థ 10వ కార్యక్రమాన్ని త్యాగరాయ గానసభ లో నిర్వహిం చారు.నట భూషణ్ శోభన్ బాబు నటించిన సినిమాల నుండి గాయనీ గాయకులు పాటలను ఆలపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా వంశీ రామ రాజు విచ్చేసారు.ఈ సందర్భంగా శ్రీ వంశీ రామరాజు మాట్లాడుతూ తన సంస్థ ప్రారంభోత్సవం శ్రీ శోభన్ బాబు ప్రారంభించారని వారి ప్రతి కార్యక్రమం ఆనాటి నుండి ఈ రోజు సైతం విజయవంతమైన ఎన్నెన్నో కార్యక్రమాలకు శోభన్ బాబు స్ఫూర్తి అన్నారు. స్వర విహారం సంస్థ అధ్యక్షులు రామ్ ద్రోణంరాజు ను అభినందిస్తూ అభిరుచిగల కార్యక్రమాలు చేస్తూ ఈరోజు తన అభిమాన నటులు శోభన్ బాబు గారి హిట్స్ తో షుమారు నాలుగు గంటలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అని చెబుతూ తనకెంతో ఇష్టమైన శోభన్ బాబు/ జమున పేరు మీద నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు తాను ముందుంటానని ఇలాంటివి మరిన్ని జరపాలని కోరారు.ఈ నాటి ఈ కార్యక్రమం లో సౌభ్యాగ లక్ష్మి/జ్ఞానవల్లి వ్యాఖ్యానం తో రక్తి కట్టించారు మరి కొందరు ఔత్సాహికులు గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో శోభన్ బాబు పాటలతో అలరించారు.

## శివాజీ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయుడి గా మన దేశం కోసం, ధర్మం కోసం పోరాడిన శివాజీ మహారాజ్ అభిమాని. గత సంవత్సరం కాలంగా చత్రపతి శివాజీ మహారాజ్ అనే ఫౌండేషన్ ని స్థాపించిన హైదరాబాద్ కు చెందిన వ్యాపారవేత్త చంద్రశేఖర్ దశరథరావ్ చవాన్. సోమాజీ గూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన దేశం కోసం మన ప్రజల కోసం మన ధర్మం కోసం ఆయన త్యాగాలను ఆయన గొప్పతనాన్ని ప్రతి ఒక్క భారతీయునికి తెలియాలనే ప్రయత్నం భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంట్తో పాటు అన్ని రాష్ట్ర సచివాలయాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ ఫోటోను ప్రదర్శించాలి జాతీయ గీతం మాదిరిగానే, పాఠశాలలు, అసెంబ్లీలు, పార్లమెంట్ మరియు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమయంలో శివాజీ మహరాజ్కు అంకితం చేసిన శ్లోకాన్ని తప్పనిసరిగా పాడాలి. ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరై దేశం కోసం చేసిన త్యాగాలను గౌరవించాలి.శివాజీ కోటలను వాటి చారిత్రక ప్రాముఖ్యత మరియు సాంస్కృఎతిక గౌరవం కోసం వునరుద్ధరించాలి. మరియు సంరక్షించాలి, వాటిని వునర్ని ర్మించాలి. ప్రభుత్వం అన్ని శివాజీ కోటలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించాలి. శివాజీ మహారాజ్ విగ్రహాలు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పెట్టాలి. దేశ వ్యా ప్తంగా శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఎటువంటి పరిమితులు లేకుండా అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 19వ తేదీని హైందవి స్వరాజ్య అభియాన్ దివస్ మరియు జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్‌గా హిమ విద్యా సనగవరపు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా - హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా సీఎంఏ హిమ విద్యా సనగవరపు ఎన్నికయ్యారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ సీఎంఏ భవన్లో మంగళవారం ఈ ఎన్నిక నిర్వహించారు. ఆమెకు పేరోల్‌తో సహా ఫైనాన్షియల్ అకౌంటింగ్, కాస్టింగ్, టాక్సేషన్ పై రెండు దశాబ్దాల అనుభవం ఉంది. వివిధ సంస్థలు స్వతంత్రంగా నిర్వహించే అంతర్గత ఆడిట్‌లు, హెచ్‌ఆర్ ఆడిట్‌లలో నైపుణ్యం కలదు. గత పదేళ్లుగా ప్రాక్టీస్ కాస్ట్ అకౌంటెంట్‌గా ఉన్నారు. ఎన్జీవోలలో చురుకుగా పాల్గొంటున్నారు.ఇతర ఆఫీస్ బేరర్లుగా వైస్ చైర్‌పర్సన్‌గా సీఎంఏ లావణ్య కందూరి, కార్యదర్శిగా సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, కోశాధికారిగా సీఎంఏ డీ వెంకట రామ్ బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ సీఎస్ కీర్తి అగర్వాల్, సీఎంఏ ఎన్ గణేష్, సీఎంఏ మునునూరి బాల కృ ఎష్ణ, సీఎంఏ ఎల్ ఎన్ శృఎతి కనిగల్పుల, సీఎంఏ ఈవీ ఉషా రాణి ఎన్నికయ్యారు. సీఎంఏ అనగా కాస్ట్ మేనేజ్మెంట్ అకౌంటెంట్.

## బస్టాప్ ను వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలి

మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : ఆరుట్ల గ్రామ కూడలి వద్ద ఉన్న బస్టాప్‌ను ప్రజల సౌకర్యార్థం వెంకటేశ్వర కాలనీ వద్దకు మార్చాలని కోరుతూ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వద్ద ఉన్న బస్టాప్‌కు పక్కనే బ్యాంకు ఉండడం వలన బ్యాంకుకు వచ్చే ప్రజల ద్విచక్ర వాహనాలు, కార్లు పార్క్ చేయడంతో బస్ డ్రైవర్‌లు ఇబ్బందులకు గురవుతున్నారు.

# సర్పంచ్ సేవలు మరవలేనివి



అన్నారంలో సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సన్మానించిన గ్రామస్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4): సర్పంచ్ సేవలు మరవలేనివని, గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయమని గ్రామస్థులు అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ఆదివారం కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ టి.అనితా పకీరప్ప, ఉప సర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులను గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో వారు గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ టెంపుల్‌లో పూజలు చేసినఆర్‌బిఎల్ శ్రీనివాస్ రెడ్డి

● తీర్థ ప్రసాదాలు అందించిన పూజారులు



తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః తాండూరు పట్టణంలోనీ గుమస్తా నగర్ లో వెలసి ఉన్న శ్రీ కట్ట మైసమ్మ టెంపుల్‌లో అమ్మవారికి ఆదివారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన, మరియు ఆర్ బి ఎల్ ఫ్యాక్టరీ యజమాని ఇన శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, మిత్రులతో కలిసి అయన పూజ కార్యక్రమం లో పాల్గోన్నారు శ్రీనివాస్ రెడ్డి కి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించారు అమ్మ వారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలి అని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్' పలువురు నేతలు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 04)ః మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో కుమ్మరి అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్కెఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి ఆదివారం అంజయ్య అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించారు. మాజీ సర్పంచ్ సనగారి సురేందర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలిరెడ్డి, మొగులయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# హెూరా హెూరుగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్

## తల్లిదండ్రుల కేరింతల నడుమ ముగిసిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్



షామిర్ పేట, మేజర్ న్యూస్(ఫిబ్రవరి04):తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మేడ్చల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు హెూరాహెూరీగా హెూరాహెూరీగా జరిగాయి. వివిధ పాఠశాల నుంచి 200 మంది అండర్-8,10,12 అండ్ 14 బాల బాలికలు పాల్గొని వారి క్రీడా ప్రతిభను చాటారు ప్రారంభ కార్యక్రమంలో నిర్వహలు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమై నదని క్రీడలకు మొదటి మొదటి మెట్టు విద్యార్థి దశనని ఈ దశలో ఉపాధ్యా యుల అడుగుజాడలలో ఉత్తమ క్రమశిక్షణలో చదువుతోపాటు ముందుండాల ని విద్యార్థికి కావలసిన శారీరక మానసిక ఉత్సాహం క్రీడల ద్వారా మాత్రమే సాధ్యమని తెలియజేశారు, మేడ్చల్ జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ సబ్ జూనియర్ అథ్లెటిక్స్లో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 10వ తారీకు కొత్తగూడెంలో జరిగే 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలలో మేడ్చల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు క్రీడాకారులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సోలాపూర్ స్వాములు, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సమ్మయ్య, తెలిపారు, క్రీడల అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసినారు, బహుమతి ప్రధానోత్సవం తల్లిదండ్రుల కేరింతల మధ్య జరిగింది.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ అశోక్, దయాల్, వీర శేఖర్, రవి, మణికంఠ, హర్ష వర్ధన్ రెడ్డి, సురేందర్, శ్యాంసుందర్ మరియుతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### మేడ్చల్ ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ భద్రారెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 04) క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని మల్లారెడ్డి ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి అన్నారు. మండలంలోని అవుషాపూర్ ద్రోణాచార్య క్రికెట్ మైదానంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీఎల్ క్రికెట్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి హెల్త్ సిటి డైరెక్టర్ చామకూర భద్రారెడ్డి ముఖ్యఅథితిగా పాల్గొని ఏపీఎల్ లో గెలుపొందిన కింగ్స్ లెవెన్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. యువత క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలని తెలిపారు. ఓడినవారు కుంగిపోకుండ, గెలిచిన వారు ఉప్పొంగి పోకుండ గెలుపు ఓటములను



సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్ భిక్షపతిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎల్సాని అయిలయ్యయాదవ్. నాయకులు కొట్టీ గోపాల్ రెడ్డి, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కవాడి వామన్ రెడ్డి, కవాడి కుశలవ రెడ్డి, వీరేశం, దయాకర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**● మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ● రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కోర్పోరేటర్ బినీగి జంగయ్య యాదవ్**

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,కోర్పోరెటర్ బినీగి జంగయ్య యాదవ్ లు అన్నారు. ఈ మేరకు ఉచిత రక్తదాన శిబిరాన్నికి ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల ఈడెన్ మార్ట్ వద్దా రాసాల కుమార్ యాదవ్ తండ్రి రాసాల మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం మా నాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ... రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలన్నారు..కోర్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్, రసాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ ,కాలని వాసులు పాల్గొన్నారు.




ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న తోటకూర వజ్రష్ యాదవ్



## ఘనంగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డికి వీడ్కోలు



శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు.

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): మండల పరిధిలోని ఎబ్బానూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. సర్పంచ్ పదవిని ఒకభాద్యతగా నిర్వహించి గ్రామాన్ని సస్యశ్యామలం చేశానని ఆయన పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని అన్నారు. గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయం

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మాజీ హోంగార్డుల క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ హోంగార్డులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4): హైకోర్టు నుంచి ఆర్డర్ పొందిన మాజీ హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని మాజీ హోంగార్డులు ఆర్.నాగప్ప, జె.నగేశ్, ఖాసీం, నర్సిములు, ఎండీ.అక్లక్ హుసేన్, నర్సిములు, మల్లికార్జున్ తదితరులు అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి హైకోర్టు నుంచి ఆర్డర్ పొందిన మాజీ హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా కనుమరుగైన హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంగార్డులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్న సంఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... అంతారం గ్రామ సమీపంలోని అదే గ్రామానికి చెందిన కావలి శ్రీనివాస్ ట్రాక్టర్ నెంబర్ టీఎస్34 జి4080 దాంట్లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ లేవని చెప్పడంతో ట్రాక్టర్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీశైలం మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తుస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేటి నుంచి చెన్గోముల్‌లో

# క్రికెట్ టోర్నమెంట్

**★ ప్రారంభించనున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



మాజీ సర్పంచ్ పెంటన్న.

పూడూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 04): క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని క్రికెట్ ఆర్గనైజర్లు నర్సింలు పాండు ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో రాకంచెర్ల మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటన్న ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు విజేతలకు మొదటి బహుమతి రూ..లు 50,000 రన్నర్ కప్ రూ..లు 25,000 వేల నగదు బహుమతి తో పాటు షీల్డ్ కవర్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయటానికి సామాజిక కార్యకర్త పెంటన్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందరికో పేదలకు, విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మజీద్ మతిన్ నర్సింలు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
5 ఫిబ్రవరి 2024

## 20 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి మంజూరు

**నేడు అచ్చంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో ఎమ్మెల్యేచే చెక్కుల పంపిణీ - తాహసీల్దార్,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఉమ**



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి అందుబాటులో ఉన్నాయని మండల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఉమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు అచ్చంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్( ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో) మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేస్తునట్లు వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వివరాలను తెలిపారు. కేతావత్ పల్లవి (ఎం సి తండా), ఇస్లావత్ సుజాత, ఒగ్గు ప్రమీల (మగ్దూం పూర్),కె. సరస్వతీ, మూడావత్ మల్లిక, ఎస్.సరోజ, పల్లె నీరజ (లింగాల), లవుడ్యా సునీత, నేనవత్ శిరీష ,జర్పుల మౌనిక (అప్పాయి పల్లి), ఎస్ రాజేశ్వరీ ,కత్రాజు అనిత ,పూజ (శాయిన్ పేట), మూడావత్ సంధ్య,నేనావత్ జయశ్రీ (పద్మన్న పల్లి), కాట్రావత్ మంజుల ( జిలుగు పల్లి తండా), జి స్వాతి (రాంపూర్), జీ హరిత (కోమటి కుంట), బక్కిల్ల మమత (అంబటీ పల్లి), వి సుజన (దారారం) ఒక్కరికీ ఒక లక్ష నూట పదహారు రూపాయిల చోపున్న చెక్కులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైన లబ్ధిదారులందరు కూడా నేడు అచ్చంపేట యందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి చెక్కులను తీసుకోవాల్సిందిగా ప్రకటనలో కోరారు.

## గ్రామీణ బందును జయప్రదం చేయండి

**- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఈనెల 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు. ఆదివారం రాజనగరం వడ్డె గెరిలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు , కార్మిక , ప్రజా, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేయాలి కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని సుమారు 14 నెలలపాటు ఎండనక వాననక చలికి వణుకుతూ సుమారు 670 మంది రైతులు చనిపోయిన రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని రైతులు నిరసన చేస్తున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకుంటామని మాట ఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా తక్షణమే మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు పార్లమెంట్లో ప్రకటన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని, నిత్యావసరాలపై జీఎస్టీ ని ఉపసంహరించాలని, పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంట గ్యాసులపై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, ఇల్లు లేని వారందరికీ గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాములు, బాలయ్య, సాలమ్మ, లలిత, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణుల లోను నిరుపేదలుగా ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు, వారికి ఇందిరమ్మ గృహాలను సైతం అందిస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. రానున్న క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవిష్కరించారు. శైవ జంగమ అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎంవైఎస్ బంక్వెట్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వీరశైవ జంగమార్చక సంఘా భవన నిర్మాణానికి వనపర్తి పట్టణ శివారులో స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రత్యేక నిధిని కేటాయించిన మొట్టమొదటి ప్రభుత్వమని ఎన్నికల హామీలో సైతం అర్చన అర్చకులకు 12 వేల పారితోషికాన్ని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ నందు మఠం శశిభూషణ సిద్ధాంతి ఉమ్మడి జిల్లా వీరశైవ అర్చక సంఘం అధ్యక్షులు శివశ్రీ, కన్మనూర్ సురేష్ శాస్త్రి కోటీశ్వర శాస్త్రి, నటరాజ్ శాస్త్రి ,ప్రకాష్ శాస్త్రీ తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన అర్చకులు ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని అర్చకులు, నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ చీర్ల సత్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, నాయకులు రాంచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, షఫీ, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం నెగ్గుతుందా ..వీడుతుందా..!



- **మెజార్టీ పాలకవర్గ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ వారే... - చైర్మన్ వైస్ చైర్మన్ పదవి గండం..**
- **చైర్మన్, వైస్ చైర్మన్ లపై టిఆర్ఎస్ కౌన్సిలర్ తిరుగుబాటు**
- **రెండోసారి తెరపైకి వచ్చిన అవిశ్వాస తీర్మానం, తాడో పేడో తేల్చుకోనున్న బిఆర్ఎస్ కౌన్సిలర్**
- **అవిశ్వాస పెడుతున్నట్లు సంతకాలు పూరించి మాజీ మంత్రికి లేఖ సనుకులంగా రాకపోతే ఓకే..**
- **జిల్లా కలెక్టర్ కు నోటీస్ ఇస్తామని వెల్లడి.. - నేటితో అవిశ్వాస తీర్మానానికి రానున్న క్లారిటీ..**

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో ముసలం నెలకొంది. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవి గండం వెంటాడుతుంది. వారిపై అవిశ్వాసం పెట్టే యోచనలో కౌన్సిలర్లు తిరుగుబాటు చేస్తున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఓటమి పాలవడంతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వల్లే పార్టీ ఓటమిపాలైందని టిఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయి నాయకులు చర్చ మొదలైంది. రానున్న ఎంపీ ఎన్నికల్లో వారిద్దరి వల్ల పార్టీకి మరింత దెబ్బతిన అవకాశాలు ఉన్నాయని అందుకు పట్టుబట్టి వారి పదవుల నుండి వైదొలిగే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలో కౌన్సిలర్లు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి విన్నవించడం జరిగింది. **మారనున్న రాజకీయం.....!** నూతన ప్రభుత్వం ఏర్పాటుతో వనపర్తి నియోజకవర్గం లో సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికీ ఉమ్మడి జిల్లా అయినా పాలమూరు లో అవిశ్వాస తీర్మానానికి చెక్ పడింది. దీంతో మరింతగా వేడి మొదలైంది. జిల్లాలో మొదటినుంచి ఉన్న మున్సిపాలిటీగా ఉన్న వనపర్తి మంచి గుర్తింపు ఉంది. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్న నేపథ్యంలో వారిని గద్దె దించాలనే వ్యూహంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. ఈ ఇద్దరి వల్ల పార్టీకి మరింత నష్టం చేకూర్చే విధంగా ఉందని ఈ అంశంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకంగా విన్నవించారు. మాజీ మంత్రి కి రెండోసారి అవిశ్వాస తీర్మానం తెరపైకి తేవడంతో సానుకూలంగా స్పందిస్తారా, లేక స్పందించరా అనేదానిపై తీవ్ర ఉత్కంఠ మొదలైంది. **కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండానే..!** మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గాలంటే ఖచ్చితంగా మెజార్టీ అవసరం. ప్రస్తుతం టిఆర్ఎస్ చెందిన 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేయగా మరో నలుగురు కలుస్తా అవిశ్వాసం నెగ్గుతుంది .కానీ చైర్మన్ వైస్ చైర్మన్ మినహాయిస్తే టిఆర్ఎస్ సభ్యుల సంఖ్య 21 మాత్రమే సంతకాలు చేసిన 18 మందితో మిగతా ముగ్గురు కలిసి వచ్చిన సంఖ్య 21 సభ్యులవుతారు. అదే పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవిలోకి రాజీనామా చేస్తే కాంగ్రెస్ లేదా టిడిపి మద్దతు లేకుండా అవిశ్వాసం నెగ్గడం వీలుకానట్లే. కౌన్సిలర్ అంతా కాంగ్రెస్ మద్దతు లేకుండా అవిశ్వాసం పెట్టాలని భావించడం గమనార్ధం. నేటితో తెలనున్న అవిశ్వాస తీర్మానానికి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందా లేదా అన్నది వేచి చూడాలి. ఈసారి టిఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తుది నిర్ణయంతో అవిశ్వాసానికి తేర పడుతుంది , లేదంటే కలెక్టర్ కి నోటీసు ఇచ్చి తీర్మానం చేసే అవకాశాలు ఉన్నాయి. ఏం జరుగుతుందన్నది వేచి చూడాలి.

## అద్వానికి భారతరత్న రావడం సంతోషకరం - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి వ్యవస్థాపకులు,మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానికి భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో అద్వానీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ...14 ఏళ్లకే ఆర్ఎస్ఎస్ లో చేరి విభాగ్ కార్యదర్శి రాజస్థాన్ ఢిల్లీ రాష్ట్రాలలో సంఘ ప్రచారక్ గా,జన సంఘ్ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా 1980లో జనతా పార్టీ ఓటమి అనంతరం ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి భారతీయ జనతా పార్టీని ప్రారంభించిన వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ భీష్మాచార్యుడు ఎల్.కే. అద్వానీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గొర్ల బాబురావు, మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, కదిరే మధు ,పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాములు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ , పట్టణ నాయకులు జంగం సురేందర్, విక్రమ్, బొడ్డుపల్లి కొండన్న, బొలెమోని రాములు, సూర్యవంశం శీను, రాఘవేందర్, జనంపల్లి మహేందర్, భూపతి గౌడ్ , ఎద్దుల రాజు, చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేటి నుండి జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్ లో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో గావ్ చలో బస్తీ చలో (పల్లెకి పోదాం బస్తికి పోదాం) అభియాన్ కార్యక్రమంపై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో నేటి నుండి 8వ తేదీ వరకు గావ్ చలో బస్తీ చలో (పల్లెకు పోదాం బస్తికి పోదాం) నిర్వహించడం జరుగుతుందని, ఈ అభియాన్ నిర్వహణ కొరకై జిల్లా స్థాయిలో కన్వీనర్ ఇద్దరు కో కన్వీనర్, మండలంలో కన్వీనర్,కో కన్వీనర్, పోలింగ్ బూత్ లో బూత్ సంయోజక్ నియమించడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్ర, ప్రతి మండలానికి జిల్లా నాయకులు ఇన్చార్జిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం , జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గొర్ల బాబురావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, కదిరే మధు , పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్ , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాములు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ, పట్టణ నాయకులు జంగం సురేందర్ ,విక్రమ్, బొడ్డుపల్లి కొండన్న, బొలెమోని రాములు, సూర్యవంశం శీను, రాఘవేందర్, జనంపల్లి మహేందర్, భూపతి గౌడ్ ,ఎద్దుల రాజు, చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఎంమ్ఎస్ దినోత్సవం






హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అన్బ్రేకబుల్ స్పిరిట్– నావిగేటింగ్ లైఫ్ విత్ పేరుతో పుస్తకం ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆవిష్కరించబడింది ఇది నాన్ ఎంమ్ఎస్ ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ ద్వారా రచించబడిన భారతదేశంలోని మొట్టమొదటి పుస్తకం –మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను ఎంమ్ఎస్ పేషెంట్స్ని మోస్ట్ స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను, ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్లో పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్,మీనా గుప్తా రోగులు బీమా పరిధిలోకి తీసుకొనిరావాలని ప్రభుత్వాన్ని రావాలని కోరుకున్నారు. ఈ సంవత్సరం డే యొక్క థీమ్ అని ఆమె చెప్పారు.హైదరాబాద్, ఫిబ్రవరి 04, 2024..... ఆదివారం బేగంపేటలోని హోటల్ వివంతలో ఇండియా ఎంఎస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్బ్రేకబుల్ స్పిరిట్ నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంమ్ఎస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఇది నాన్– ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ రచించిన భారతదేశం లోనే మొట్టమొదటి పుస్తకం ఈ పుస్తకాన్ని 500 మందికి పైగా అతిథుల సమక్షంలో మాజీ్రా శ్రీ దుర్గా ప్రసాద్ మరియు నిజాంల అసఫ్ జాహీ రాజవంశం యొక్క 9వ అధిపతి , రౌనక్ యార్ ఖాన్, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు మరియు చైర్పర్సన్ శ్రీమతి మీనా గుప్తా, డాక్టర్ సుధీర్ కుమార్, అపోలో హాస్పిటల్స్ నుండి న్యూరాలజిస్ట్ లాంఛనంగా ఆవిష్కరించారు.సరైన రోగనిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ మరియు మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చని ప్రజలకు తెలియజేయడం రచయిత చెప్పిన పుస్తకం యొక్క లక్ష్యం . ఇది వ్యాధి గురించి అవగాహన కల్పించాలనే ఏకైక లక్ష్యంతో ఒక సామాన్యుని ప్రయోజనం కోసం సులభంగా చదవగలిగే మరియు అనుసరించే ఆకృతిలో వ్రాసిన ఆంగ్లంలో పుస్తకం. దీని ధర రూ. 249/– మరియు అమెజాన్లో ఆన్లైన్లో అందుబాటులో ఉంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంమ్ఎస్‌తో బాధపడుతున్న వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఫరీదా రాజ్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది. ఈ ఎన్కౌంటర్ అంతగా తెలియని ఈ వ్యాధిపై వెలుగు నింపాలనే ఆమె అభిరుచిని పెంచింది. అన్బ్రేకబుల్ స్పిరిట్: నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్, అనే పుస్తకం, పరిస్థితి వల్ల ప్రభావితమైన వారి జీవితాలను అర్థం చేసుకోవడానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ పుస్తకం పాఠకులను మల్టిపుల్ స్క్లెరోసిస్తో జీవించే ప్రపంచంలోకి అంతర్దృష్టితో కూడిన ప్రయాణాన్ని ఆహ్వానిస్తుంది. ఇది యొక్క చిక్కులను, దాని ప్రాథమిక అంశాల నుండి వివిధ జీవిత దశలు మరియు సంబంధాలపై దాని తీవ్ర ప్రభావాల వరకు పరిశోధిస్తుంది. యొక్క ప్రాథమిక అంశాలు, యువతపై దాని ప్రభావం, సంబంధాలు, పేరెంట్హుడ్ మరియు భయాలను ఎదుర్కోవడంలో సవాళ్లను అన్వేషించే అధ్యాయాలతో, ఈ పుస్తకం యొక్క భౌతిక, భావోద్వేగ మరియు మానసిక కోణాలపై సమగ్ర దృ్ాఎక్పథాన్ని అందిస్తుంది.హృ ఎదయపూర్వక కథనాలు మరియు వ్యక్తిగత అనుభవాల ద్వారా, రచయిత తో నివసిస్తున్న వారు ఎదుర్కొనే పోరాటాలు మరియు విజయాలపై వెలుగునిచ్చారు, అలాగే ఈ ప్రయాణంలో సంరక్షకుల కీలక పాత్ర. పాఠకులు ప్రతి పేజీని తిప్పినప్పుడు, వారు విలువైన అంతర్దృాఎష్టులు, ఆచరణాత్మక సలహాలు మరియు యొక్క సవాళ్లను నావిగేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేసే సంఘం యొక్క భావాన్ని వెలికితీస్తారు. పుస్తకం అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిస్థితి యొక్క పరిమితులకు మించి విస్తరించే సహాయక మరియు సానుభూతిగల నెట్వర్క్ను నిర్మించడంలో మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. అన్బ్రేకబుల్ స్పిరిట్ అనేది ఉన్న వ్యక్తులకు, వారి ప్రియమైనవారికి మరియు ప్రతికూల పరిస్థితులలో మానవ ఆత్మ యొక్క స్థితిస్థాపకత గురించి లోతైన అవగాహనను కోరుకునే ఎవరికైనా ఒక ఆశాజ్యోతిగా నిలుస్తుంది. ఇది జ్ఞానం, కరుణ మరియు ఐక్యత యొక్క శక్తికి నిదర్శనం. సంక్లిష్టమైన పరిస్థితి ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, చివరికి ధనిక, మరింత అనుసం, దానిత జీవితం వైపు మార్గాన్ని ప్రకాశిస్తుంది. ఫరీదా, రచయిత్ర అనేక కోణాలు కలిగిన మహిళ. ఆమె నిశ్శబ్దంగా సమాజం కోసం చాలా ప్రభావవంతమైన పని చేసింది. ఫరీదా మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా–హైదరాబాద్ చాప్టర్ ఎంమ్ఎస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా పనిచేస్తున్నారు. ఈ లాభాపేక్ష లేని సంస్థ మల్టిపుల్ స్క్లెరోసిస్ బారిన పడిన వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేస్తుంది మరియు (మల్టిపుల్ స్క్లెరోసిస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్)తో అనుబంధంగా ఉంది.మల్టిపుల్ స్క్లెరోసిస్ ఎంమ్ఎస్ అనేది కేంద్ర నాడీ వ్యవస్థ ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక నాడీ సంబంధిత రుగ్మత. ఇది చాలా కుటుంబాల జీవితాల్లో విధ్వంసం సృ్ాఎష్టిస్తున్న ఒక సంభావ్య వికలాంగ వ్యాధి అని పుస్తకావిష్కరణకు ముందు ఏర్పాటు చేసిన చర్చా కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు. ఈ ప్యానెల్ చర్చను ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మరియు మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ హరి మోహన్ మోడరేట్ చేశారు. –మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను పేషెంట్లను చాలా స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను అని అపోలో హాస్పిటల్స్లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ చెప్పారు. పుస్తకం గురించి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ఈ పుస్తకంలో చాలా మంది వైద్యులకు తెలియని లేదా ఏ నాడీ సంబంధిత పుస్తకాలు మాట్లాడని చాలా విషయాలు ఉన్నాయి. చికిత్స మందులకు మించినది. చికిత్సకు మించిన విషయాలు ఈ పుస్తకంలో ఉన్నాయని ఆయన చెప్పారు.మీనా గుప్తా మాట్లాడుతూ రోగులు బీమా పరిధిలోకి రారు. ప్రభుత్వం ఈ విషయం లో చొరవ తీసుకోవాలని అన్నారు. కాబట్టి ఈ సంవత్సరం డే యొక్క థీమ్ . ఎంఎస్ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నుంచి వికలాంగుల సర్టిఫికెట్లు పొందేందుకు సహకరించాలని ఆమె కోరారు.

# 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు



దుండిగల్ మేజర్ న్యూస్ : అమాటేర్ కబడ్డీ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఏకెఎఫ్ఐ) వారి అధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లిలో నిర్వహిస్తున్న 49వ జాతీయ నేషనల్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఎంతో నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అక్కడితోనే ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో మగ్గుతున్న క్రీడాకారులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కోరారు.




# కనువింద



నక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో 15 వ గ్రాండ్ నర్సరీమేళలో కనువిందు చేస్తున్న పూల కనువిందు–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయ మని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్ లో వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ విత్ సపోర్ట్ ఆఫ్ విజ్ఞాన్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ విజ్ఞాన్ స్కూల్ లో మెగా హెల్త్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో, కంటి పరీక్షలు, క్యాల్షియం టెస్ట్, దంత పరీక్షలు, పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు .ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్, విజ్ఞాన్ స్కూల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డాక్టర్ వాసిరెడ్డి, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు రామ రావు, డాక్టర్ స్వాన్ ప్లాస్టిక్ సర్జన్, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగ పూలు



సికింద్రాబాద్ కుమ్మరిబస్తీలో మోదుగపూల సోయగం... –ముషరాబాద్ మేజర్‌న్యూస్

# విద్యతోనే సమాజంలో ఉన్నత గౌరవం

- బాబాసాహెబ్ ఆలోచనే అంబేద్కర్ సంఘాల ఆశయం కావాలి... కీసర సిఐ వెంకటయ్య
- కీసరలో వైభవంగా 106వ వారం జ్ఞానమాల కార్యక్రమం

కీసర,మేజర్ న్యూస్:విద్యతోనే సమాజంలో ఉన్నత గౌరవం లభిస్తుందనే విషయం ప్రజలందరూ తెలుసుకొని కీసర సిఐ వెంకటయ్య సూచించారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 106వ వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటలకు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్యర్యంలోని కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కీసర సిఐ వెంకటయ్య, ఎస్ ఐలు రాజశేఖర్, నాగరాజులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహంకు జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా సి ఐ వెంకటయ్య మాట్లాడుతూ అంబెద్కర్ గొప్పదనాన్ని తెలియజేస్తూ విద్య యొక్క అవసరం, సమాజంలో అసమానతలు తొలగాలంటే చదువు, జ్ఞానం అవసరమని అన్నారు. ఎస్ ఐ రాజశేఖర్, నాగరాజులు మాట్లాడుతూ అంబెద్కర్ పడ్డ కష్టాలకోర్చి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తీరును తెలియజేసారు. ఐక్యమత్యంతో ఊరూరా యువతను మేల్కొలపాలని బాబాసాహెబ్ ఆలోచనే అంబేద్కర్ సంఘాల ఆశయం కావాలన్నారు. కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్ ,సంయుక్త కార్యదర్శులు: కంచెమిది సంతోష్, మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు, గంగి సుధాకర్, కట్ట శంకరయ్య లతోపాటు సంఘం పెద్దలు : గోధుమకుంట ఎంపిటిసి మంచాల కిరణ్ ప్రవీణ్ జ్యోతి, మాజి సర్పంచ్ గంగి మల్లేష్, మాజి


**కీసరలో జరిగిన 106వ వారం జ్ఞానమాలలో పాల్గొన్న సిఐ వెంకటయ్య.**

ఎంపిటిసి కొమ్ము మల్లేష్, దండుగుల ఆంజనేయులు, మాజి ఉప సర్పంచ్ మంచాల రాజలింగం, మొరుగు రవీందర్ రామిడి విజయ్ రెడ్డి, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్ చినింగని మల్లేష్, రొండ్ల కృష్ణ, శీలం మల్లేష్ చినింగని భూపాల్ కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, కీసర గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి, చినంగని సుధాకర్, పండుగ రాజలింగం ముదిరాజ్, చినింగని యాదగిరి, 108 సిబ్బంది చిత్రం రవి, బండారి నర్సింగరావు ,ఎర్ర సాయిలు, తుడుం బాలకృష్ణ, ఆర్ సి ఎం ప్రకాష్, పూంద్రు పవన్‌లు పాల్గొన్నారు.

# ధరణి కాలనీ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక

### నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులకి శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న తుంగతుర్తి రవి.

మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 04): పీర్జాదిగూడ కార్పొరేషన్ 2 వ డివిజన్ పరిధిలోని ధరణి కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించగా ఎన్నికల్లో కాలనీ వాసులు ఉత్సహంగా పాల్గొన్నడంతో సాధారణ ఎన్నికలను తలపించాయి. కాలనీలో మొతంగా 143 ఓట్లు ఉండగా, 127 ఓట్లు పోల్ కావడం విశేషం, అధ్యక్ష పదవికి ముగ్గురు బరిలో నిలువగా మంచాల ప్రకాష్ అత్యదికంగా 62 ఓట్లను కైవసం చేసుకోగా, సెక్రటరీ పదవికి ముగ్గురు పోటీ పడగా అందులో 54 ఓట్లును గెలుచుకున్న తండా శ్రీనివాస్ గౌడ్ సెక్రటరీ గా కోశాధికారిగా చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా లింగాల శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా రాజు గౌడ్, శేకర్ గౌడ్, కమిటీ సభ్యులు గా శ్రీనివాస్ రెడ్డి,రామాంజనేయులు, యాదవ రెడ్డి ఎన్నికైనట్లుగా ఎలక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘానికి పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి బృందం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ మా పై నమ్మకం తో గెలిపించిన కాలనీ వాసులకి ఎల్లపుడు ఋణపడి ఉంటామని కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తూ, సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతూ కాలనీ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేసి కాలనీ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్నే నాగప్ప

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప పేర్కొన్నారు. ఆదివారం తాండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు తాండూరు మండల పార్టీ అధ్యక్షులు ఆదేశాల అనుసారంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని ఖాజాపూర్ ఉదండాపూర్, మైసమ్మ తండా, సంకిరెడ్డిపల్లి,గుండ్లమడుగు తాండ గ్రామాలలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఉపాధ్యక్షులను కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ జన్నే నాగప్ప తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా తాండూరు మండల పరిధిలోని 33 గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలానికి


నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం.

కావలసిన నిధులు ప్రజలకు కావలసిన అవసరాలకు నిధులను మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


ప్రత్యేక పూజలు చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లిలో నూతన బొడ్రాయి ప్రతిష్టాపనకార్యక్రమం స్థానిక కౌన్సిలర్లు రెడ్యానాయక్, జైదుపల్లి మురళి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రామంలో బొడ్రాయి ఊరేగింపు కార్యక్రమంఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై పూజలు నిర్వహించారు. స్పీకర్‌ను కౌన్సిలర్లు సన్మానించారు. సోమవారం బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉండడంతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు అనంతయ్య, యు. బాగయ్య, రాజు నాయక్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 4): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపకారవేతనాల మంజూరుకు (2023-24 విద్యా సంవత్సరంలో) సంభందించి జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల ( ఎస్సీ) విధ్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఫ్రెషర్స్ అలాగే రెన్యూవల్ స్కాలర్షిప్ ల కోసం కూడా మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు tsepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులు పంపించుకోవాలి. ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు, ప్రిన్సిపల్స్ తమ కళాశాల నుంచి అర్హులైన ఎస్సీ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లకు ధరఖాస్తు చేసుకునే విదంగా తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ కోరారు.

# ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 04):ప్లాస్టిక్ నిషేదంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పర్యావరణ పరీరక్షణకు కృషి చేయాలని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సాయి నగర్ కాలనీ, హనుమాన్ నగర్, ఇంద్రా నగర్ కాలనీ, అన్నోజి గూడ ఓల్డ్ విలేజ్ లో ఆదివారం మార్నింగ్ వాక్‌లో మున్సిపాలిటీ కమిషనర్ వేమన్ రెడ్డితో కలసి పర్యటించి ప్లాస్టిక్ నిషేదం పై ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిందని, ఇది భవిష్యత్తు తరాలకు ప్రమాధకరమని, నేడు కాలుష్యంతో వాతావరణంలో పెను మార్పులు వచ్చి కొత్త కొత్త వ్యాదులు వస్తున్నాయని గుర్తు చేశారు. ప్లాస్టిక్ నిషేదంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వాణి, వర్క్ ఇన్స్పెక్టర్ సాయి తేజ, సూపర్ వైజర్ గాంధారి అశోక్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.